CAREERINDIA

# MARKING SCHEME FOR SAMPLE QUESTION PAPER (2018-19)
## for the Board Exams March / April – 2019

## తెలుగు

## TELUGU (A.P)
**(Code:107)**

**Class: XII** | **Marks: 100** | **Time : 3Hrs**

---

## విభాగము – 1

**1అ) క్రింది పద్యపాదములలో ఏదైనా ఒక్కింటికి గణవిభజన చేసి లక్ష్య లక్షణ పూర్వకముగా సమాధానమిమ్ము. 1x5=5 మా**

- గురు, లఘువుల గుర్తింపునకు – 1మార్కు
- యతి, ప్రాసల గుర్తింపునకు – 1 మార్కు
- గణముల గుర్తింపునకు – 1 మార్కు
- లక్షణ సమన్వయం – 2 మార్కులు

**జవాబు:**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U \| \| | U \| U | \| \| \| | U \| \| | U \| \| | U \| U | \| U |
| i) గ్రామకు | టీర కో | టులను | కాపుర | ముండెడు | కర్ష కా | ళికిన్ |

లక్షణాలు: ప్రతి పాదమునకు:

భ,ర,న, భ, భ, ర, వ అనే గణములు ఉండును.

20 అక్షరములు ఉండును. 10 వ అక్షరము యతిమైత్రి . 2 వ అక్షరము ప్రాస

- గురు, లఘువుల గుర్తింపునకు – 1మార్కు
- గణముల గుర్తింపునకు – 1 మార్కు
- లక్షణ సమన్వయం – 1½ మార్కులు
- లక్షణాలు – 1½మార్కు

**జవాబు:**

| హ | హ | హ | ర | భ |
|---|---|---|---|---|
| U \| | U \| | U \| | U \| U | U \| \| |
| ii) మేడి | పండు | చూడ | మేలిమై | యుండును |

| హ | హ | హ | న | హ |
|---|---|---|---|---|
| U \| | U \| | U \| | \| \| \| | U \| |
| పొట్ట | విప్పి | చూడ | పురుగు | లుండు |

లక్షణాలు:

1 – 3 పాదాలలో మొదటి మూడు వరుసగా సూర్య గణములు తరువాత రెండు

ఇంద్ర గణములు, 2 – 4 పాదాలలో ఐదు సూర్య గణములు ఉండును.

www.careerindia.com

CAREERINDIA

ప్రతీ పాదంలో 1 – 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి ఉంటుంది.

యతికి బదులు ప్రాసయతిని పాటింపవచ్చును. ప్రాసనియమం ఉండదు.

సమన్వయం: మొదటి పాదంలో 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు, రెండవ పాదంలో 5 సూర్యగణాలు వచ్చినందున ఇది ఆటవెలది ఉపజాతిపద్యం

**ఆ. క్రింది అలంకారములకు లక్ష్య లక్షణ పూర్వకముగా సమాధానమిమ్ము.** **2x5=10**

- ■ అలంకారము గుర్తింపుకు - 1 మార్కు
- ■ లక్షణమునకు - 2 మార్కులు
- ■ లక్ష్య, లక్షణ సమన్వయము - 2 మార్కులు

**i) రుద్రమ్మదేవి చండీశ్వరి దేవి అన్నట్లు జలజలా పారించు శాత్రవుల రక్తమ్ము.**

ఇందలి అలంకారం ఉత్ప్రేక్ష

**లక్షణం:** ఉత్ప్రేక్ష అనగా ఊహ. ఉపమాన ధర్మములు ఉపమేయమునందు కాన వచ్చుటచే ఉపేమేయ మును ఉపమానముగా ఊహించిన ఉత్ప్రేక్ష అనబడును

**సమన్వయం:** ఇందు ఉపమానమైన చండేశ్వరి దేవి వలె రుద్రమదేవి శత్రువుల యొక్క రక్తాన్ని పారించనందున ఇది ఉత్ప్రేక్ష అలంకారం ఐనది. ఇక్కడ అన్నట్లు అనే ఉహవాచకంతో సమన్వయము చేయబడినది

**ii.** మా నాన్నగారి మాటలే వేదమంత్రాలు.

**జవాబు:** ఈ పాదమునండు రూపక అలంకారము కలదు.

**లక్షణం:** ఉపమేయానికి,ఉపమానానికి అభేదం చెప్పినట్లయితే అది రూపకాలంకారం అవుతుంది.

ఉపమేయము నందు ఉపమాన ధర్మాన్ని ఆరోపించినట్లయితే రూపకాలంకారం.

**సమన్వయం:** ఈ వాక్యము నందు ఉపమేయానికి,ఉపమానానికి అభేదం చెప్పబడింది.

**iii. హనుమంతుడు సముద్రములు దాటెను. మహాత్ములకు సాధ్యము కానిది లేదు కదా!**

ఇందు అర్థాంతరన్యాసాలంకారం కలదు

**లక్షణం:** సామాన్య వాక్యమును విశేష వాక్యంతో కాని, విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతో గాని సమర్థించుటను అర్థాంతరన్యాసాలంకారం అందురు

సమన్వయం : ఇచ్చట విశేషం సామాన్యం తో సమర్థించబడింది

**2.** క్రింది **ఆంగ్ల** వ్యాసమును తెలుగులోనికి భావానువాదాన్ని చేయండి. **1x7=7**

***Every intelligent person is bound to have some aspirations, aims and ambitions in life. A life without an ambition can very well be compared to a ship without a rubber which falters and flounders on a tumultuous sea. Ambition infuses discipline and makes life meaningful. Of course, only having an ambition is not enough. A person should strive hard to achieve his or her ambition. Without making an effort a person cannot realize anything in life. Then his or her ambition will simply remain an idle dream.***

- ■ పదముల అర్థములకు భావయుక్తముగా అనువాదము ఉండవలెను. - 5 మార్కులు
- ■ అక్షర దోషములు ఉండరాదు. - 1 మార్కు



www.careerindia.com

- తెలుగు భాష పదములను మాత్రమే వాడవలెను. - 1 మార్కు
- అక్షరదోషాలకు 1/8 మార్కు చొప్పున తగ్గించబడును.
- (అనేక పర్యాయములు ఇతర భాషా పదములు వాడినచో 1 మార్కు తగ్గించ వలెను.)

**జవాబు:** ప్రతీ తెలివైన మనిషి తన జీవితంలో కొన్ని ఆకాంక్షలకు, ఆశయాలకు మరియు దిశా నిర్దేశాలకు తప్పనిసరిగా బద్ధుడై ఉంటాడు. ఒక లక్ష్యం లేని జీవితం గందరగోళంగా ఉన్న సముద్రంలోని రబ్బర్ లేని ఫల్టర్లు తూటాల తో దెబ్బ తిన్న ఓడ వలే దిక్కు లేనిదౌతుంది. ఆశయమనేది జీవితాన్ని క్రమశిక్షణగా, అర్థవంతంగా మరియు ధృడంగా తయారు చేస్తుంది. అయినా ఆశయమొక్కటి ఉన్నంత మాత్రాన సరిపోదు. ఒక మనిషి అతను లేదా ఆమె యొక్క ఆశయ సిద్ధికోసం చాల కష్ట పడ వలసి ఉంటుంది. ప్రయత్నమనేది చేయకుండా ఎవరూ కూడా జీవితంలో ఏమీ తెలుసుకోలేరు. ప్రయత్నమనేదే చేయని పక్షంలో అతని లేదా ఆమె యొక్క ఆశయం అనేది ఒక కలగానే మిగిలిపోతుంది.

## విభాగము – 2

**3**. క్రింది అపరిచిత గద్యమును చదివి ప్రశ్నలకు సంక్షిప్తముగా సమాధానమును వ్రాయుము. 5**x**2=10

మానవుల నిజమైన అభివృద్ధికి, మనో వికాసానికి కొలసూచికలు నైతిక విలువలు. నైతికవిలువలులేని వ్యక్తీ జీవనం పూవులు పూయని ఉద్యానవనం. నైతిక విలువలు వ్యక్తుల శ్రేయస్సుతోపాటు దేశ సంస్కృతీ, సంపదకు, మహోన్నత గుణ సంపదకు ఆలవాలంగా నిలుస్తాయి. జీవితం లో ఏది సాధించాలన్నా నిర్మలమైన మనస్సు అత్యంత ముఖ్యం. అందుకు తగిన రీతిలో నైతికజీవితం గడపడం ఎంతో అవసరం. నైతిక జీవితం వల్లనే మనిషి జన్మ సార్థకమవుతుందని భారతీయుల వేద పురాణాలు, ఇతిహాస, ఉపనిషద్గ్రంథాలు ప్రభోదిస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని మతాలు ప్రత్యక్షంగాను పరోక్షంగాను నీతి సూత్రాలనే ప్రవచిస్తున్నాయి. చరాచర జీవరాశికి భూమి ఆధారమైనట్లు, సకల సద్గుణాలకు శీలమే అనగా నైతిక జీవనమే ఆధారమని **బుద్ధచరితం** చాటుతుంది. సత్య నిష్ఠతో జీవించడం, సర్వ ప్రాణుల యందు దయా గుణాన్ని కలిగి ఉండటం, సత్కర్మలను ఆచరించడం అనగా తల్లిదండ్రుల యందు ఆదరణ, గురువులు, పెద్దలయందు గౌరవం, పిల్లలయందు వాత్సల్యము, ఇరుగుపొరుగు వారియందు నిర్మలమైన ప్రేమ, దౌర్భాగ్యులు, అసహాయులయందు సేవాభావము మొదలైనవన్నీ నైతిక గుణాలే. వీటినే "సత్యంవద ధర్మం చర ", "సత్యమేవ జయతే", "ధర్మో రక్షతి రక్షితః" అని ఉపనిషత్తులు పేర్కొన్నాయి. హరిశ్చంద్రుడు, శ్రీరాముడు, ధర్మరాజు మొదలైనవారి నైతిక జీవన చరితను పురాణాలు ప్రవచిస్తున్నాయి.

**ప్రశ్నలు:**

i. మానవుని అభివృద్ధికి కారణ భూతమైన వేవి?

**జవాబు:** మానవుల నిజమైన అభివృద్ధికి, మనో వికాసానికి కొలసూచికలు నైతిక విలువలు.

**ii.** జీవితం లో ఏదైనా సాధించాలంటే ఏమి అవసరం?

**జవాబు:** జీవితం లో ఏది సాధించాలన్నా నిర్మలమైన మనస్సు అత్యంత ముఖ్యం.

Iii. నైతిక గుణాలంటే ఏమిటి?

www.careerindia.com

**జవాబు:** సత్య నిష్ఠతో జీవించడం, సర్వ ప్రాణుల యందు దయా గుణాన్ని కలిగి ఉండటం, సత్కర్మలను ఆచరించడం అనగా తల్లిదండ్రుల యందు ఆదరణ, గురువులు, పెద్దలయందు గౌరవం, పిల్లలయందు వాత్సల్యము, ఇరుగుపొరుగు వారియందు నిర్మలమైన ప్రేమ, దౌర్భాగ్యులు, అసహాయులయందు సేవాభావము మొదలైనవన్నీ నైతిక గుణాలే.

iv. నైతిక గుణాలను తెలియజేసే గ్రంథాలేవి?

**జవాబు:** నైతిక జీవితం వల్లనే మనిషి జన్మ సార్థకమౌతుందని భారతీయుల వేద పురాణాలు, ఇతిహాస, ఉపనిషద్గ్రంథాలు ప్రభోదిస్తున్నాయి.

v. దేని నాచరించడం వల్ల మానవ జన్మ సార్థకమౌతుంది?

**జవాబు:** నైతిక గుణాలను **ఆచరించడం** వల్ల మానవ జన్మ సార్థకమౌతుంది.

- తగు సమాధానం కొంత వ్రాసినా 1 మార్కు ఇవ్వవలెను.

## విభాగము – 3

4. క్రింది వానిలో ఏదైనా **ఒక్కొంటికి** వ్యాసమును రాయండి. **1x10=10 మా**

- ఉపోద్ఘాతము / నిర్వచనము సరిగా ఉన్నచో – 2 మార్కులు
- విషయ విశ్లేషణ – 4 మార్కులు
- కారణములు / లాభములు – 1 1/2 మార్కులు
- పరిష్కార మార్గాలు నివారణోపాయములు – 1 1/2 మార్కులు
- ముగింపు – 1 మార్కు
- పదజాల వాడుక పద్ధతి, వ్యాస రచనా రీతి, విషయ సమన్వయం, జాతీయములు, సామెతలు సూక్తులు సందర్భానుసారం ఉపయోగించక పోయినను, అక్షరదోషములున్నను 2 మార్కుల వరకు తగ్గించవలెను.

### i. విద్యార్థులు –రాజకీయాలు

విద్యార్థి అనగా విద్యనుకోరివచ్చువాడు. అట్టివాడు తన విద్యార్థిదశలో ఉన్నతమగు విజ్ఞానము నొసగు విద్యను నేర్వవలెను. ఆదశలో వారిబుద్ధి సూక్ష్మముగానుండి ఎట్టి విషయమునైనను అర్థము చేసికొని జ్ఞప్తియందుంచుకొనగల శక్తి కలిగి ఉండును. రాజకీయాలు సమస్యాత్మకమైనవి. అందోళనకరమైనవి పరస్పర ద్వేషాలు, కుట్రలతో , ఎత్తుకు పై ఎత్తులతో కూడుకొని ఉంటాయి. రాజకీయలు అనుభవజ్ఞులకే అందోళనము కలిగించు నట్టివి. లేత వయస్సులు గల బాలురు విద్యార్థిదశలో నిట్టి రాజకీయములలో ప్రవేశించరాదు. విద్యార్థులు జ్ఞానాభివృద్ధికి, సంపూర్ణమగు దోహదము విచ్చు విద్యాభ్యాస కాలము దుర్వినియోగమగును. అందుకే వారు రెండింటికి చెడిన రేవడిఅగుదురు. కాబట్టి రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనరాదు అన్నది పల ఎవురి అభిప్రాయము.

దేశప్రతిష్ట, సమాజాభ్యుదయం రాజకీయ వ్యవస్థమీదనే ఆధారపడి ఉంది. రాజకీయాలు లేని సమాజాన్ని విడదీయలేం. అంటే ప్రజలకీ రాజకీయాలకీ అవినాభావసంబంధంవుంది. దేశ భవిష్యత్తు రేపటి పౌరులైన

www.careerindia.com

విద్యార్థులపై ఆధారపడి ఉండుటచేత వారుకొంత వరకు రాజకీయలను అర్థంచేసుకోవడంలోతప్పేమీలేదు. నవ సమాజాభ్యుదయాన్ని ఆశించే మంచి రాజకీయ వ్యవస్థకోసం విద్యార్థులు పూనుకోవడంలో తప్పేమీలేదు.

ఈ దేశ పౌరుడిగా రాజకీయాలలో పాల్గొనే హక్కు అతనికి ఉంది. మహాత్మగాంధీ ఆనాడు చేపట్టిన స్వాతంత్ర్యోద్యమంతోవిద్యార్థులు తమ చదువులకు స్వస్తిచెప్పి ఉద్యమించి తామూ దేశ పౌరులము అని చాటుకున్నారు.

విద్యార్థులు ప్రత్యక్షంగా రాజకీయాలలో పాల్గోనరాదు. దేశమునకు మహోపద్రవము సంభమించి తాను కూడా అందుపాల్గొని దేశమును రక్షింపని చో దేశ క్షేమమునకే భంగము కల్గునన్న స్థితిలో విద్యార్థులు రాజకీయములలో దిగవచ్చును.

కావున ప్రతివిద్యార్థియు తన విద్యాభ్యాస కాలమును సద్వినియోగము చేసుకొనవలెను. ఏ రాజకీయ పార్టీలను ఆశ్రయించకూడదు. తమ పార్టీ పేరుకై విద్యార్థులను రెచ్చగొట్టు పార్టీల జోలికి విద్యార్థులు పోరాదు. నేటి విద్యాలయములోని క్రమశిక్షణా రాహిత్యానికి కారణమిదియే.

## ii. <u>వన్య ప్రాణి సంరక్షణావశ్యకత</u>

**ఉపోద్ఘాతం :** వన్యప్రాణులనగా అడవులందు స్వేచ్ఛగా జీవించే మృగాలని అర్థం. భగవంతుడు మనిషిని సృష్టించినట్లే ఎన్నో జీవ, జంతుజాలాన్ని సృష్టించాడు. ఆ సంగతి మరచి, స్వార్థంతో ఇతర ప్రాణులను వేటాడి నశింప చేస్తున్నాడు. వీటికి తగిన రక్షణ కలిగించటం మన కనీస బాధ్యత.

**అడవులు :** వన్య మృగములకు అరణ్యములే నివాసములు. అట్టి అడవులను విచక్షణ లేకుండా కొట్టివేయుట వలన ఆ అడవి మృగాలకు సహజ నివాసము కరవగుచున్నది. ముఖ్యంగా అడవులు నశించుట వలన వర్షములు తగ్గుచున్నవి. వాతావరణంలో వేడి. కాలుష్యం పెరుగుచున్నది. నేలల సారం క్రమంగా క్షీణిస్తోంది. అందువలన సారవంతమైన మైదానములు కూడా ఎడారులుగా మారుతున్నవి. అందువలన మృగములు ప్రశాంతంగా నివశించటానికి వీలులేక నశించి పోతున్నవి.

**నశించిపోవుచున్న వన్యప్రాణులు :** ఒకప్పుడు క్రూరమృగముల వలన మనిషికి ప్రమాదం వుండేది. నేడు మనిషి వలననే జంతువులకు ప్రమాదం ఏర్పడింది. ఒకప్పటి శరభ మృగము, డైనోసార్' అను జంతుజాతి, గండభేరుండము అనే పక్షిజాతి పూర్తిగా నశించిపోయినవి. 'గిర్' అడవులలోను, ఆఫ్రికా అడవులలోనూ వుండే సింహాల సంఖ్య బాగా తగ్గిపోయింది. సన్నని నల్లటిచారలు వుండే రాయల్ చైనీస్ జాతిపులులు కూడా నశించిపోయే ప్రమాదం ఏర్పడింది.

**మన కర్తవ్యం :** వన్య మృగ సంరక్షణకై నేడు "బ్లూక్రాస్" వంటి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయుచున్నవి. కానీ, అది ఎంతమాత్రం చాలదు కొన్ని అడవులను అభయారణ్యాలుగా ప్రకటించి జంతువులను అచట స్వేచ్ఛగా బ్రతకనివ్వాలి. ఆ అడవులలో వేట నిషేధించాలి.

**ముగింపు :** భారతదేశం కూడా వనముల, వన్యమృగ సంరక్షణకు కృషి చేస్తోంది. జంతునియాలైన అడవులను అభయారణ్యాలుగా ప్రకటించింది. అడవులు, వన్య ప్రాణుల వలన 'సమతుల్యము' లభించును. ఈ విధంగా ప్రకృతి సహజ సంపదయైన వన్యప్రాణులను పరిరక్షిస్తే మానవాళికి మహోపకారం జరుగుతుంది.

CAREERINDIA

**iii. మాతృభాషలో విద్యాబోధన**

**ఉపోద్ఘాతం :**

1) భాష మనస్సులో ఉన్న భావాన్ని ఎదుటవారికి తెల్పుటకు సహాయపడేది.

2) ఉగ్గుపాలతో తల్లిదండ్రుల నుండి నేర్చే భాష తల్లి భాష, మాతృభాష

3) అట్టి మాతృభాషలో ప్రావీణ్యం కల్గి ఉండే భాషలో విద్యనేర్పడానికి మాతృభాషలో విద్యాబోధన అంటారు

**విషయ విశ్లేషణ :**

1) శిశువు పుట్టినది మొదలు శబ్దాలను అనుకరిస్తూ తల్లి మాటలనే వింటూ మాటను నేర్చుకుంటాడు.

2) విని అర్థం చేసుకునే అవగాహన కల్గి ఉంటాడు కాబట్టి అలాంటి తల్లిభాషలో అర్థం చేసుకోవడం సులభం సమాధానాలు సొంతమాటల్లో చెప్పడం తేలిక.

3) "పరభాష ద్వారా నేర్చేవిద్య సోపానాలు లేని సౌధంలాంటిది". అని విశ్వకవి రవీంద్రులు అన్నారు.

4) సాంకేతిక పదాలు మాతృభాషలో వ్రాయలేమని ప్రాంతీయ భాషలో మంచి ఉద్యోగం పొందడం కష్టమని కొందరు తల్లిదండ్రులు ఆంగ్లభాషలో విద్యబోధన వైపు మొగ్గుచూపుతున్నారు.

**ముగింపు :** "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి" అంటారే మరి మాతృభాషకూడా జనని జన్మభూమితో సమానమే కదా! మాతృభాషలో విద్యాబోధన అంటే తల్లిపాలతో శిశుపోషణని మరిచి పోకుండా ఆచరించాలి "అమ్మపాల రుచులు అక్షరాలుగా మారి పసి పదాల మాతృ భాషయయ్యె మాతృభాషలో మమతను మరచిన జాతిలేదు. ప్రగతిలేదు.

## విభాగము – 4

5. క్రింది వానిలో ఏదైనా **ఒక్కింటికి** సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి. **1x4=4 మా**

**i.** అందుచే దేశ దేశములలోని విద్వాంసులు అతని ఆస్థానమునకు వచ్చు చుండిరి.

- కవి పరిచయం – 1 మార్కు
- సందర్భమునకు – 2 మార్కులు
- భావము – 1 మార్కు

**జవాబు:**

**కవి పరిచయము:** గోలకొండ పట్టణము అను పాఠము నుండి గ్రహించ బడినది. దీనిని ఆదిరాజు వీర భద్ర రావు రచించారు. తెలంగాణ వ్యాస సంపుటి నుండి ఈ పాఠ్యము గ్రహించబడినది.

**సందర్భము:** గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబ్ షా విద్యా ప్రియుడు. ఈతని ఆస్థానములో కవులు, పండితులు, హిందూ, ముస్లిం మతముల వారు ఉన్నారు. విద్యాగోష్టి సదా సాగుచుండెను. ఇబ్రాహీం కుతుబ్ షా చాలాకాలము రాజాదరణమున పెరిగిన వాడగుటచే ఆంధ్ర భాషా మాధుర్యమును తెలిసినవాడు. ఇతడు విజ్ఞాన

www.careerindia.com

CAREERINDIA

శాస్త్రములు, లలిత కళలు, వాఙ్మయము వృద్ధి చేయుటకు ప్రయత్నించెను. అందుచే దేశ దేశములలోని విద్వాంసులు ఇతని ఆస్థానమునకు వచ్చుచుండిరి అని కవి చెప్పిన సందర్భము.

**వాక్యం:** అందుచే దేశ దేశములలోని విద్వాంసులు అతని ఆస్థానమునకు వచ్చు చుండిరి.

**వాక్యార్థము:** అందువల్లనే అన్ని దేశములలోని పండితులు ఇతని ఆస్థానమునకు వస్తున్నారు.

**ii.** నీ విప్పుడు ఏడవక పోతే నిన్ను మళ్ళీ వర్కుహౌస్ లో పారేసి వస్తా.

**జవాబు:**

**కవి పరిచయము:** శ్రీ నౌదుం రామ్మోహన్ గారిచే రచింపబడిన సాహిత్యావలోకనం నుండి గ్రహింపబడిన చార్లీ చాప్లిన్ పాఠం నందలిదీ వాక్యము.

**సందర్భము:** పూర్వం వర్కు హౌస్ లు నరక సదృశంగా ఉండేవి అనుటకు ఈ ఒక్క సంఘటన చాలు. చార్లీ చాప్లిన్ మూకీ చిత్రాలు తీస్తున్నపుడు ది కిడ్ అనే చిత్రంలో ఒక 5, 6 ఏళ్ల బాలుడి పాత్ర ధరించేందుకు ఒక కుర్ర వానిని తీసుకున్నారు. ఒక సన్నివేశంలో ఆ కుర్రాడు ఏడవాలి. కానీ ఎంత ప్రయత్నించినా ఆ కుర్రాడు ఏడవడం లేదు. అపుడు ఆ పిల్ల వాని తండ్రికి చెప్పినపుడు ఆ తండ్రి వాడిని ఏడిపించడానికి బెదిరించిన సందర్భములో పై వాక్యము చెప్పబడినది.

**వాక్యం:** నీ విప్పుడు ఏడవక పోతే నిన్ను మళ్ళి వర్కుహౌస్ లో పారేసి వస్తా.

**వాక్యార్థము:** ఇప్పుడు నీవు ఏడవక పోతే మళ్ళి నిన్ను వర్కు హౌస్ లో పడేసి వస్తాను.

**6. క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానమును రాయుము.** **2x5=10 మా**

**i. యజమాని తనను నిర్లక్ష్యము చేస్తున్న వైనాన్ని పూర్వ వైభవాన్ని ఏ విధంగా వివరించింది?**

- రచయిత, పాఠం పేరు – 1/2 మార్కు
- ప్రశ్న సందర్భమునకు – 1/2 మార్కు
- విషయాన్ని సమగ్రంగా, దోషరహితముగా, వాచకము నందలి మాటలలో వ్రాసినచో – 4 మార్కులు
- క్రింది అంశాల ఆధారంతో విద్యార్థి విపులంగా సమాధానం వ్రాయాలి.

**జవాబు:**

**ఎద్దుపై యజమాని చూపిస్తున్న నిర్లక్ష్యం:** యజమాని ముసలి ఎద్దును కొట్టంలో ఒక మూల కట్టి పడవేశాడు. ఆ ఎద్దు, ఈసురోమని పడి ఉంది. ఆ సంగతిని ఎవరూ గమనించేవారు కాదు. ఆ ఎద్దు చుట్టూ రొచ్చు. దాని శరీరం మీద గోమార్లు ఉండేవి. ఆ ఎద్దు శరీరాన్ని శుభ్రం చేసి, ఆ ఎద్దు సుఖంగా చచ్చేలా చేయాలని ఎవరికీ పట్టేది కాదు. ఇంకా ఆ ఎద్దు చావలేదని, ఆ యజమానితో పాటు ఇంటిలో వారందరూ విసుక్కుంటూ ఉండేవారు.

యజమాని తండ్రికీ, ముసలి ఎద్దుకూ స్నేహం ఉండేది. ఆ ముసలాయన ఎద్దుపై స్నేహంతో ఎద్దు దగ్గర కాసేపు కూర్చునేవాడు. యజమాని చూస్తే "ఇక్కడ నీకేం పని" అని తండ్రిని గదమాయించేవాడు. ముసలి ఎద్దు

www.careerindia.com

వెన్నుపై పుండు పడింది. ఆ పుండును, కాకులు పొడుస్తూ ఉండేవి. యజమాని ఆ ఎద్దు పుండుకు మందు రాయించేవాడు కాదు. కనీసం, దాని వీపుపై చినిగిన పాటి గోనేగుడ్డను కూడా కప్పించేవాడు కాదు.

**ఎద్దు పూర్వ వైభవము:** ఎద్దు వయస్సులో ఉన్న రోజుల్లో యజమాని దానిని తన బిడ్డల కంటే ఎంతో జాగ్రత్తగా చూసేవాడు. ఆ ఎద్దును కొన్నప్పుడు ఆ యజమానికి 10 ఎకరాలు ఉండేవి. ఈ ఎద్దూ, దానితోడి ఎద్దూ చేసిన కష్టంతో ఆ రైతు 20 ఎకరాల ఆసామి అయ్యాడు.

అంత పూర్వ వైభవం కల ఆ ఎద్దు ముసలిది కాగానే, దానిపై యజమాని నిర్లక్ష్యం వహించాడు.

## ii. కవిగా, నవలాకారునిగా బాపిరాజు విశిష్టతను వివరించండి?

**జవాబు:** కవిగా బాపిరాజుగారికి ఒక విశిష్ట స్థానం ఉంది. బాపిరాజుగారి కవితాధార తేటగా, సూటిగా, సున్నితంగా గుండెలు చీల్చుకొని ఉబికి వచ్చిన తలపుల బుగ్గలా వెలువడుతుంది. అందులో క్లిష్టత కానీ, శుష్కమైన చమత్కార ప్రియత్వంకానీ, శబ్దధ్వనిపై లాలసత కానీ కనబడదు.

**ఉదా:** "తేరా ఉన్నదే బాలా, నీకూ నాకు నడుమ ఒక్కణ్ణె, ఒక్కణ్ణె"

ఈ ఒక్కణ్ణె అనడంలో ఒంటరిగా ఉన్న ఎన్నో హృదయాల ఆక్రందన వినిపించి, శరీరం జల్లుమనిపిస్తుంది. ఆయన భావచిత్రాన్ని మన మనస్సులపై చెరగని శిల్పంగా చెక్కుతుంది.

'ఓ పలనాటి యోలమందా' అంటూ బాపిరాజుగారు సయించిన రాగం, కోటగోడలనూ, కంచు దర్వాజాలనూ దాటుకొని, దూసుకుపోయే సత్తువ గలది.

నవలాకర్తగా బాపిరాజు చెరగని రూపులు గీశాడు. ఆయన నవలలో సర్వమానవ ప్రేమ, అందరి యోగ క్షేమాలపై కోరిక, అందరిపై సమతాదృష్టి కనిపిస్తాయి. 'నారాయణరావు' అనే బాపిరాజుగారి నవలలో, ఆ గొప్పదనమే కనిపిస్తుంది. అందుకే ఆ నవల, యువకులకు శిరోధార్యంగా, పరమ ఆదర్శంగా, చదవడానికి ఇష్టంగా తయారయ్యింది.

తుఫాను నవల రాసేముందు బాపిరాజుగారు ఎన్నో భూగోళ చిత్రాలనూ, ఎన్నో యాత్రాగ్రంధాలను చూశారు. స్వయంగా అయన చేసిన పర్యటనలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

మొత్తం మీద అడవి బాపిరాజుగారు అద్వితీయుడైన కవి, నవలాకర్త.

## iii. చార్లీ చాప్లిన్ వ్యక్తిత్వాన్ని విశదీకరించండి ?

**జవాబు:** చార్లీ చాప్లిన్ ప్రసిద్ధ ఇంగ్లీషు సినిమా హాస్య నటుడు, నిర్మాత. ఈయన 1889 లో బ్రిటన్ లో పుట్టి 1977లో స్విట్జర్లాండులో మరణించారు. చాప్లిన్ ప్రగతిశీల చిత్ర నిర్మాత. జీవన విషాదాన్ని, ప్రపంచ పరిస్థితులనూ హాస్యానికి జోడించి, ఆసక్తికరంగా చిత్రించాడు. "ద కిడ్", "ద గ్రేట్ డిక్టేటర్" వంటి గొప్ప చిత్రాలు నిర్మించాడు. చాప్లిన్ శాంతి కాముకుడు. యుద్ధ వ్యతిరేకి. ప్రజాస్వామ్య ప్రియుడు.

చాప్లిన్ గొప్ప నటుడే కాదు, గొప్ప రచయితే కాదు కరుణ, శాంతి ప్రియత్వం, న్యాయ కాంక్ష, మానవులపై అంతులేని దయ, యుద్ధం పట్ల తీవ్ర నిరసన, మూర్తీభవించిన వ్యక్తిత్వం ఈయనిది. అన్యాయాన్నీ,అక్రమాన్నీ సహించడం ఈయన తత్వానికి విరుద్ధం.

www.careerindia.com

CAREERINDIA

చార్లీ చాప్లిన్ సమకాలీన సమాజానికి చక్కని ప్రతిబింబంగా "మాన్స్యూ వర్దు" అనే మరో గొప్ప చిత్రాన్ని కూడా నిర్మించాడు. చార్లీ చాప్లిన్ తన ఆత్మకథను 'నా ఆత్మ కథ' అనే పేరుతో రచించారు. ప్రపంచ గమనాన్ని విశ్లేషణాత్మకంగా గమనించి తన అభిప్రాయాలను తన ఆత్మకథలో వ్యక్తం చేశాడు. చార్లీ చాప్లిన్ గొప్ప నటుడు, నిర్మాత, రచయిత. గొప్ప వ్యక్తిత్వం కలవాడు.

**7. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక్కింటికి సమగ్రముగా సమాధానమిమ్ము.** **1x8= 8**

- పాఠ్య పరిచయం - 1 మార్కు
- విషయ నిర్వచనం - 1 మార్కు
- విషయ విశ్లేషణ - 4 మార్కులు
- ముగింపు - 2 మార్కులు
- గమనిక: నాటిక లక్షణము తెలుసుకోకపోయినచో ఒక మార్కు తగ్గించ వలెను.

**i.** "పై పంట" నాటికలోని రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి?

**కవిపరిచయం :** ఈ నాటిక రచయిత నార్ల వెంకటేశ్వర్రావు గారు.

**విషయ విశ్లేషణ :** చేతిలో పంటను చేతి నుండే దళారీలు తన్నుకుపోతుంటే తన కుటుంబ అవసరాలను వాయిదా వేసుకుంటూ జీవిస్తున్న ఎందరో రైతులు జీవనానికి అద్దం పట్టిన నాటికయిది. పాత్రల పరిచయం, సంభాషణ తగిన విధముగా విశ్లేషించుట.

**ముగింపు :** పై పంట, పైపంట అని కళ్ళన్నీ వాని పైనే పెట్టుకోవడమే గాని అనుభవానికి రాకపోవడం ఇందలి ముఖ్య విషయం. పండించే వరకే పంట రైతుదని సగటు రైతు ఆర్థిక పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపించిన ఈ నాటికకు, పైపంట అనుపేరు సార్థక నామధేయమే.

**ii.** "కనువిప్పు" నాటిక సారాంశము వ్రాయుము.

**ఉద్దేశ్యము :** విజ్ఞుడైన స్నేహితుడు దారితప్పిన ఒక మిత్రునికి కనువిప్పు కలిగించుట.

**పాత్రల పరిచయం :** పాత్రల పేర్లు తెల్పుట - 1 మార్కు

పాత్రల ద్వారా విషయాన్ని అవగాహన గావించుట

**నేపద్యము:** పెళ్ళైనాక భార్య తెలివి తక్కువదనీ, చదువు సంధ్యలు లేని మొద్దని మరొక పెళ్ళికి తయారై కట్టుకున్న భార్యను అన్యాయం చేయడం తగదని పట్టణపు గాలి తగలి కొడుకు పట్టపగ్గాలు లేకుండా ఎగురుతుంటే కన్న తండ్రి బుద్ధి చెప్పవలసినదిపోయి కొడుకుకి వత్తాసు పలుకుట. - 1 మార్కు

ఆ పరిస్థితుల్లో ఆడపిల్ల తండ్రి మనోవేదన

- **విషయమును విపులంగా వివరించి సమన్వయం కావించవలెను. - 4 మార్కులు**

**ముగింపు :** ఆపదలో సరైన సలహానిచ్చి జీవితాన్ని సరిదిద్దగలవాడే నిజమైన స్నేహితుడు అనే విషయాన్నికనువిప్పు నాటిక ద్వారా గ్రహించబడినది. - 1 మార్కు

ఆధునిక నాటకమైనప్పటికి నాటకీయత విలువలు కలిగిన పాఠ్యాంశమిది.

**8. క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యమును వ్రాయుము.** **1x8=8**

**i.** తడవేలోరి పుళిందరాజ! చనుమధ్యాహ్నంబు డాయంగన

య్యెడు నీవేళ శివార్చనంబునకు మాకేకాంతమై యుండగా

గడునీవుం గడు డస్సినాడవటవీపంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింతేటికిన్

- కవిపరిచయం – 1/2 మార్కు, క్రియా పదంతో ముగింపు – 1/2 మార్కు
- సందర్భం–1/2 మార్కు, అన్వయక్రమం – 1 మార్కు
- అర్థాలు – 4 మార్కులు (ప్రతీ పాదమునకు 1 మార్కు చొప్పున నాలుగు పాదాలకు 4 మార్కులు)
- భావానికి – 1 మార్కు, విశేష అంశమునకు – 1/2 మార్కు

**జవాబు:**

**కవి పరిచయము:** మహాకవి శ్రీ నాథునిచే రచింపబడిన హరవిలాసము సప్తమాశ్వాసము నుండి గ్రహించబడిన స్పర్థ అను పాఠము లోనిది.

**పద్య సందర్భం:** అర్జునునకు కిరాతుని వేషములోనున్న శివునకు జరిగిన వాగ్వాదము లోనిది.

**ప్రతి పదార్థము:**

| | | |
|---|---|---|
| ఓరి పుళిందరాజ | - | ఓ పుళింద ప్రభువా! ( ఓ చెంచు రాజా!) |
| తడవు | - | ఆలస్యము |
| ఏల | - | ఎందులకు? |
| చను | - | (నీవు) ఇక్కడ నుండి వెళ్ళిపో |
| మధ్యాహ్నంబు | - | మధ్యాహ్న కాలము |
| డాయంగ నయ్యెడున్ (డాయంగన్+అయ్యెడున్) | - | సమీపించబోతోంది (సమీపిస్తోంది) |
| ఈ వేళ | - | ఈ సమయము |
| మాకున్ | - | మాకు |
| శివార్చనంబునకున్ (శివ + అర్చనంబునకున్) | - | ఈశ్వర పూజకు |
| ఏకాంతమై | - | ఏకాగ్రమై (ఆ ఒక్క విషయమునే గుఱిగా చేసికొనినదై) (ఒంటరిగా) |
| ఉండగాబడున్ | - | ఉండవలసి యుంటుంది (ఉండాలి) |
| నీవున్ | - | నీవు కూడా |
| అటవీ పంక్తి | - | అడవుల వరుసలలో |
| ప్రచారంబులన్ | - | ఎక్కువగా తిరగడం చేత |
| కడున్ | - | మిక్కిలి |

www.careerindia.com

CAREERINDIA

| | | |
|---|---|---|
| డస్సినాడవు | - | అలసిపోయావు |
| కోపంబు | - | (నీ) కోపమును |
| విడు | - | విడిచిపెట్టు |
| ఇదె | - | ఇదిగో |
| శాంతిన్ | - | శాంతిని |
| గైకొను | - | గ్రహించుము (శాంతము వహించు) |
| ఇంత | - | ఇంతగా |
| వాగ్వివాదము (వాక్+వివాదము) | - | మాటలతో కలహము |
| ఏటికిన్ | - | ఎందులకు? |

**తాత్పర్యము:** ఓ పుళింద ప్రభువా! ఆలస్యము ఎందులకు? నీవు ఇక్కడ నుండి వెళ్ళిపో. మధ్యాహ్న కాలము సమీపించబోతోంది. ఈ సమయము మాకు ఈశ్వర పూజకు ఏకాగ్రమై ఉండవలసి యుంటుంది. నీవు కూడా అడవులలో ఎక్కువగా తిరగడం చేత మిక్కిలి అలసిపోయావు. కనుక కోపమును విడిచిపెట్టు. ఇదిగో శాంతిని వహించు. ఇంతగా మాటలతో కలహము ఎందులకు?

**ii.** హరిపెకలించితెచ్చివిహగాధిపుపై నిడియున్ముదంబునన్
సమర హరమౌళి చంద్ర సహజాతముబంధురగంధలుబ్ధష
ట్పరణపరీతమున్ సతతస్ఫల పోషిత దేవజాతమున్
దరుణ ఫలాశపుష్పసముదాయసమేతము బారిజాతమున్

**జవాబు:**

**కవి పరిచయము:** చరిగొండ ధర్మన రచించిన చిత్ర భారతం పంచమాశ్వాసము నుండి గ్రహించిన శ్రీ కృష్ణ సత్య పారిజాతము అను పాఠము లోనిది.

**పద్య సందర్భం:** పారిజాత వృక్షమును ఇంద్రుని ఉద్యానవనము నుండి పెకలించి తెచ్చు సందర్భము లోనిది.

**ప్రతి పదార్థము:**

| | | |
|---|---|---|
| హరి | - | శ్రీ కృష్ణుడు |
| పెకలించి | - | ఊడబెరికి (నందనోద్యానము నుండి పెల్లగించి) |
| తెచ్చి | - | తీసుకువచ్చి |
| ముదంబునన్ | - | సంతోషముతో |
| స్మరహర | - | మన్మధున్ని సంహరించిన ఈశ్వరుని |
| మౌళి | - | శిరస్సు నందలి |
| చంద్ర | - | చంద్రునితో పాటు |
| సహజాతమున్ | - | తోడ పుట్టిన దానిని (దేవదానవులు |

www.careerindia.com

పాలసముద్రమును మథించినపుడు చంద్రుడితో

పాటు పారిజాత వృక్షం కూడా పుట్టింది)

| | | |
|---|---|---|
| బంధుర | - | ఇంపయిన |
| గంధ | - | సువాసన యందు |
| లుబ్ధి | - | కోరిక గల |
| షట్చరణ | - | తుమ్మెదలతో |
| పరీతమున్ | - | చుట్టుకోబడినది (ఆవరింపబడినది) (తుమ్మెదలు సువాసనపై ప్రీతితో చుట్టుముట్టాయి. |
| సతత | - | ఎల్లప్పుడును |
| సత్ఫల | - | మంచి ఫలములతో |
| పోషిత | - | పోషింపబడిన |
| దేవ జాతమున్ | - | దేవతల సమూహము కలదియును (దేవతలకు ఎల్లప్పుడూ మంచి ఫలాలను ఇచ్చేది) |
| తరుణ | - | లేతవియైన |
| పలాశ | - | ఆకుల యొక్కయు |
| పుష్ప | - | పుష్పముల యొక్కయు |
| సముదాయ | - | సమూహముతో |
| సమేతమున్ | - | కూడుకొన్నదియును అయిన (లేత ఆకులతో పూలతో నిండినది) |
| పారిజతమున్ | - | పారిజాత వృక్షాన్ని |
| విహగాధిపుపైన్ | - | పక్షి రాజయిన గరుత్మంతునిపై (విహగ + అధిపుపైన్) |
| ఇడియన్ | - | పెట్టాడు |

**<u>తాత్పర్యము:</u>** శ్రీ కృష్ణుడు, ఈశ్వరుని శిరస్సున ఉండే చంద్రునితో పాటు పుట్టినదీ, ఇంపయిన పరిమళము నందు కోరిక గల తుమ్మెదలతో అవరింపబడినదీ, ఎల్లప్పుడునూ మంచి ఫలములతో దేవతలను పోషించేదీ, లేతవైన ఆకులతో, పండ్లతో కూడుకున్నదీ అయిన పారిజాత వృక్షాన్ని పెల్లగించి తెచ్చి, పక్షి రాజయిన గరుత్మంతుని పై పెట్టాడు.

**9. క్రింది వానిలో ఏదైనా <u>ఒక్కింటికి</u> సందర్భ సహిత వ్యాఖ్యను రాయండి.** **1x4=4**

**i. దానికి చిల్లులెన్నో లెక్క పెట్టావా ?**

■ సందర్భం : కవిపరిచయం - 1మార్కు, సందర్భం - 2మార్కులు, భావం - 1మార్కు

**<u>జవాబు:</u>**

**<u>కవి పరిచయం:</u>** ఈ వాక్యం సుద్దాల హనుమంతుగారు రచించిన "పల్లెటూరి పిల్లగాడా" అనే గేయం లోనిది.

www.careerindia.com

**సందర్భం:** పాలబుగ్గల జీతగాడు పశువులను మేపడానికి వెళ్ళేటప్పుడు చాలీచాలని చిరిగినా చొక్కా, చినిగిన గోనె కొప్పెర **ధరిస్తాడు. ఆ గోనె చింపు కొప్పెరకు ఎన్నో చిల్లులుంటాయి. కవి ఆ పాలబుగ్గల, జీతగాడి దైన్యత్వానికి బాధపడుతూ, అంత చిన్నతనంలో, ధరించడానికి సరైన బట్టలు లేకుండా ఆ పిల్లవాడు బాధ పడుతున్నాడని కవి చెప్పిన సందర్భంలోనిది.**

అర్థం: **దానికి ఎన్ని రంధ్రాలు ఉన్నాయో లెక్కపెట్టి చూసుకున్నావా ?**

వ్యాఖ్య: కవి ఈ పంక్తుల్లో బాలకార్మికుని దైన్యావస్థను పాఠకుల ముందు ప్రవేశపెట్టాడు. బాలకార్మికునికి సరైన బట్టలు లేవని తన విచారాన్నివెల్లడించాడు.

**ii. దానికి కాస్తోకూస్తో దయాధర్మం ఉన్నాయి.**

**జవాబు:**

**కవి పరిచయం:** ఈ వాక్యం కుందుర్తి ఆంజనేయులు రచించిన "కుందుర్తి కృతులు" అనే కవితా సంకలనం నుండి గ్రహింపబడిన 'నగరంలో వాన' అనే వచన గేయం నుండి గ్రహింపబడినది.

**సందర్భం:** నగరంలో కురిసే వాన కేవలం గడుసరి మాత్రమే కాదు. ఆ వానకు కూడా కొద్దో గొప్పో దయ, ధర్మం ఉన్నాయి. ఒక పచ్చి బాలెంతరాలు ఆస్పత్రిలో పురుడు పోసుకొని, మూడు రోజుల వయస్సు గల తన పసిపాపను, ముద్దుగా తన గుండెలకు అద్దుకొని ఇంటికి తిరిగి వస్తోందట. అటువంటి బాలెంతరాలి మీద వర్షం పడినా ఏదో పులజల్లులా మాత్రమే కొద్దిగా పడుతుందట. అంతే కాని భోరున కురవదట. అందువల్ల నగరంలో వానకు కొంచెం దయ, ధర్మం కూడా ఉన్నాయని కవి చమత్కారంగా చెప్పిన సందర్భం లోనిది.

అర్థం: ఆ నగరంలో వానకు కొద్దిగానైనా దయ, ధర్మం ఉన్నాయి.

**వ్యాఖ్య:** నగరంలో వాన, కేవలం గడుసరి మాత్రమే కాదనీ, దానికి కూడా అంతో ఇంతో దయ, ధర్మం ఉన్నాయనీ కవి చెప్పాడు.

**10.** క్రింది ప్రశ్నలలో ఏదైనా **ఒక్కింటికి** సమగ్రముగా సమాధానమిమ్ము.. **1x8=8**

**i.** అర్జునుడు కిరాతునితో పలికిన పలుకులెట్టివి ?

| | | |
|---|---|---|
| కవిపరిచయం | = | 1 మార్కు |
| ఉద్దేశం | = | 1 మార్కు |
| విషయ విశ్లేషణ | = | 5 మార్కు |
| ముగింపు | = | 1 మార్కు |

**కలిపరిచయం**: కవిసార్వభౌమ బిరుదాకింతుడైన శ్రీనాథ మహాకవి రచించిన హరవిలాసం నుంచి గ్రహించబడిన స్పర్థ పాఠంలోనిది.

www.careerindia.com

**ఉద్దేశం**: తాను కొట్టిన పందిని అర్జునుడు కొట్టాడనీ, అది వేట ధర్మానికి విరుద్ధమనీ, అర్జునుడు శవం మీద బాణం వేసిన వెర్రివాడనీ కిరాతుడు అర్జునుడిని నిందించాడు.

**అర్జునుడి శాంతి వచనాలు** : ఓ కిరాతుడా! మీదకు వచ్చే క్రూర జంతువును చేతినేర్పుతో కొట్టడం, సిగ్గుపడవలసిన విషయము కాదుకాదా! నీవు ఈ వంకర మాటలు మాట్లాడుతున్నావు. నీ దారిన నీవు పో. ఓ కిరాతరాజా! నీవు పందిని కావాలని కోరుతునానవో! లేక పందెం గెలువాలని కుతుహలపడుతున్నావో తెలియదు. నీవు వేటాడడంలో గల ప్రయోజనము విషయంలో, ఏదో రహస్యం ఉండి యుంటుంది ఎందుకు నీవు ఈ విధంగా మాట్లాడుతున్నావు?

ఓ పుళింద రాజా! ఆలస్యము ఎందుకు? ఇపుడు మధ్యాహ్నకాలం సమీపించబోతోంది. ఈ వేళలో ఈశ్వరార్చనకు మాకు ఏకాంతము కావాలి. నీవు కూడా అడవులలో తిరిగి బాగా అలసిపోయావు. కాబట్టి కోపాన్ని మాని శాంతం వహించు. ఇంత వాగ్వాదము ఎందుకు?
ఓ కిరాతరాజా! నీభార్య నీవూ, కుక్కల గుంపు, నీ అనుచరులూ గొప్పగా అడవిలో వేటాడిన పరిశ్రమచేత అలసిపోయారు. ఈ మా తపోవన ప్రాంతంలో మీరు ఉండాలనుకుంటే, మీరు సుఖంగా ఉండడం బాగుంటుంది అని అర్జునుడు కిరాతుని శాంతపరుస్తూ మాట్లాడాడు.
**ముగింపు** : లక్ష్యాలను పొందడం కోసం వెనకకు తగ్గని కిరాత అర్జునుల సంభాషణ చతురత శాంత గంభీర తత్వాలు, లక్ష్యసాధనకొసం స్పర్ధ విద్యార్థులు అలవర్చుకోవలసిన లక్షణాలు.

**ii. నగర జీవితాన్ని గురించిన వర్షానికి గల అవగాహనను వివరించండి.**

**నగరంలో వాన :**

కవి పరిచయం – 1 మార్కు, ఉద్దేశ్యం – 1 మార్కు

- నగర జీవితం పై వర్షానికి గల అవగాహన అనే విషయం పై విశ్లేషణ – 5 మార్కులు, ముగింపు – 1 మార్కు
- పేరాలుగా విభజించి వ్రాయవలెను.
- అక్షర దోషములు ఉన్నచో 1 మార్కు తీసివేయవలెను.

**కవిపరిచయం :** కుందుర్తి ఆంజనేయులు రచించిన నగరంలో వాన అనే పాఠంలోనిది. – 1 మార్కు
**ఉద్దేశ్యం :** వాన స్వభావాన్ని దాని దయాదక్షిణ్యాలను తెలుపుట. – 1 మార్కు
**విషయ విశ్లేషణ :** 1 మార్కు

1) నగర దర్శనకు భాగ్యం భావించుట.
2) మధ్య తరగతి ప్రజలు ఎక్కువ. వీరు గొడుగు కొనుటకు స్తోమత లేకుండుట, గోనె సంచి కప్పుకొనుట మోటుగా భావించుట.
3) నగర ఉద్యోగస్థుల అవస్థను వివరించుట.
4) బడిపిల్ల వానితో ఆడే ఆట.
5) పేదల పట్ల జాలి
6) నాజూకు నాగరీకుల బాధలు



www.careerindia.com

7) వర్షపు వికటాట్టహాసం, వీటిని వివరించుట.

**ముగింపు :** అద్దాల వంటి నగర సిమెంట్ రోడ్ల పై తమ ప్రతిబింబాలను చూసుకొంటూ మురిసిపోయే వర్షపు వర్ణన కవి హృదయం నాకు నచ్చినది. – 1 మార్కు

11. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** సమగ్రముగా సమాధానమిమ్ము. 1x8= 8

**i.** **శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక నీతి శతకములోని నీతుల్ని సోదహరణముగా వివరించండి.**

**నాటకాలు**

- నిర్వచనం – 1మార్కు, వివరణ – 1మార్కు, రకాలు – 2మార్కులు,
- నాటక సమన్వయం – 3మార్కులు, ముగింపు – 1 మర్కు = 8మార్కులు
- ముగింపునందు లేఖకుని అభిప్రాయం అనివార్యం.

**నిర్వచనం :** "కావ్యానాం నాటకం రమ్యం". – 1 మార్కు

నన్నయ వాఙ్మయానికి ముందే నాటక సాహిత్యం కలదు. పాత్రల ద్వారా కథాంశము తెలియచేయునది.

**వివరణ :** నాంది, ప్రస్తావన సూత్రదారుని ఆధ్వర్యంలో కొనసాగును. పాత్రల ఔచిత్యంను సంభాషణా చాతుర్యముతో నాటక ప్రాశస్త్యం ఏర్పడును. – 1 మార్కు

కావ్యము నాటకం రమ్యం అన్నను నాటక ప్రక్రియ చెప్పుకో తగ్గప్రాచుర్యం లేకపోవడానికి కారణాలు

1) రంగస్థలం లేకపోవుట

2) కావ్య రచనకు ఉన్న ప్రోత్సాహం నాటక రచనకు లేకపోవడం.

3) నటులకు సంఘంలో గౌరవం లేకపోవడం మొ॥.

**రకాలు** : పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటకం ద్వారా సామాజిక మార్పుకు తోడ్పడును.

**రకాల సమన్వయం:** సంఘ దురాచారాలను ఎలుగెత్తి చాటి, రూపుమాపుటకు తోడ్పడును.–2మార్కులు

ఉదా : 1) గురజాడ వారి కన్యాశుల్కం ఆనాటి సంఘ దురాచారమైన కన్యాశుల్కాన్ని రూపుమాపుటకు ఉపమోగపడుట.

2) కందుకూరి వారి బ్రాహ్మణ వివాహం, పాను గంటి వారి కంఠాభరణం మొ॥ వాటినే ప్రయోగాత్మక నాటకాలుగా అభివర్ణించవచ్చును.

**నాటక సమన్వయము :** ఇవి భావ వైవిద్యతకు, రచనా ప్రయోగం, ప్రదర్శన ప్రయోగంగా వెలువడినవి. దేశభక్తి, పురాతన సంఘ సంస్కరణాత్మకంగా నిలుచును. ప్రజల్ని చైతన్యవంతులు చేయుటకు ఉపకరణములు. – 3 మార్కులు

**ముగింపు :** నాటకంలో ప్రత్యక్ష అనుభవం కలుగును ప్రేరణకు ఉపయుక్తమగును. నవరసానుభవం కలుగును. – 1 మార్కు

**ii.** **నాటక లక్షణాలను తెల్పి, వికాస దశలను విశ్లేషించండి.**

**శతకం**

- నిర్వచనం – 1 మార్కు, మకుటం నిర్వచనమునకు – 1 మార్కు
- రకములకు – 1 మార్కు , లక్షణాలు – 2 మార్కులు, ప్రయోజనం – 1 మార్కు
- భక్త మార్గముతో అన్వయించుట – 2 మార్కులు = 8 మార్కులు

**నిర్వచనము :** శతకం అనగా నూరు కాని అంతకంటే ఎక్కువ కాని పద్యాలు ఉండవలెను.

CAREERINDIA

**మకుటము :** పద్యమున చివర ఉండునది. ఇది పద్యమునకు అందమును ఇచ్చును. మకుటము చివర పదముగాను, అర్థపాదముగాను, ద్విపాదముగాను, పూర్ణ పాదముగాను ఉండును.

కర్త తన భావాలని ఏ పద్యమునకు ఆ పద్యమునందే కూర్చును కనుక వీటిని ముక్తకాలు అందురు.

ప్రయోజనము : 1) సంఘ దురాచారాల నిర్మూలనకు పాటుపడేది.

2) సంఘరీతి, నీతి తెలుపును.

3) మానవ ధర్మాలను, ఆచరించవలసిన రీతులను తెలుపును.

భక్తి మార్గమునకు పాటు పడిన శతకకర్తలు : కంచర్ల గోపన్న దూర్జటి మొ॥ వారు.

**రకాలు :**

భక్తి శతకాలు : నారాయణ శతకం, కాళహస్తీశ్వరశతకం దాశరథీ శతకం మొ॥నవి.

భక్తి మార్గం : అనుసరణకు ఉపకరించునట్లు వ్రాసిరి:

**లక్షణాలు :**

1) ఉన్నతమైన వ్యక్తిత్వం అలవడుట.

2) ధర్మసంస్థాపనకు ఉపకరించుట.

3) ఇంద్రియ నిగ్రహాన్ని పెంచుట.

4) భక్తిని పెంపొందించుట.

■ భక్తి మార్గంతో ఏదైనా శతక పద్యాన్ని సమన్వయించ వలెను.

**12. క్రింది కవులలో ఇద్దరిని గురించి సంగ్రహముగా తెల్పండి.** **2x4= 8 మా**

**i. సాహితీ లోకంలో రాయప్రోలు సుబ్బారావు గారి స్థానం వివరించండి.**

నవ్య కవితా పితామహానిగా పేరుపొందిన రాయప్రోలు సుబ్బారావు (మార్చి 17, 1892–జూన్ 30, 1984) తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడు. ఈయన 1913 వ్రాసిన తృణకంకణముతో తెలుగు కవిత్వములో నూతన శకము ఆరంభమైనదని అంటారు. ఇందులో ఈయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించారు. ప్రేమ పెళ్ళికి దారితీయని యువతీయువకులు స్నేహితులుగా మిగిలిపోవడానికి నిర్ణయించుకున్న ఇతివృత్తముతో ఖండకావ్య ప్రక్రియకు అంకురార్పణ చేశాడు.

కళాకారుని ఊహలు, భావాలు, సృజనాత్మకతకు ప్రాధాన్యమిచ్చే కళారూపం భావుకత. 18వ శతాబ్దంలో జర్మనీ, ఫ్రాన్సు దేశాలలో వికసించిన ఈ కళాప్రక్రియ చిత్రకారులనూ, రచయితలనూ, శిల్పులనూ, కవులనూ గాఢంగా ప్రభావితం చేసింది. పాశ్చాత్యదేశాలలో పరిమళించిన ఈ భావుకతను రాయప్రోలు తెలుగులో విరజిమ్మాడు. సంస్కృత రచనలపై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనలవైపు మళ్ళించాడు.

అయితే రాయప్రోలుది గ్రుడ్డి అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన విడలేదు. మన సమాజానికి అనుగుణంగా భావుకతను అల్లి తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దాడు. రుయప్రోలు గొప్ప జాతీయవాది. తెలుగు జాతి అభిమాని. ఆయన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి. వ్యక్తిగతంగా మాత్రం కవిత్వంలో వ్రాసిన దేశభక్తికి ఫక్తు వ్యతిరేకంగా వ్యవహరించిన ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి రాయప్రోలు.

www.careerindia.com

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపురా నీ జాతీ నిండు గౌరవము
శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పాళిన భాగ్యసీమయి, వరలినది యీ భరతఖండము
భక్తి పాడరా తమ్ముడా
అమరావతీ పట్టణమున బౌద్ధులు
విశ్వవిద్యాలయములు స్థాపించునాడు
ఓరుగల్లున రాజ వీర లాంఛనముగా బలు శస్త్రశాలలు నిలుపున్నాడు
విద్యానగర రాజవీధుల గవితకు పెండ్లి పందిళ్ళు కప్పించునాడు
పొట్నూరికి సమీపమున సాంధ్ర సామ్రాజ్య దిగ్జయ స్తంభమెత్తించునాడు
ఆంధ్ర సంతతీ కే మహితా భిమాన
దివ్య దీక్షా సుఖ స్ఫూర్తి తీవరించే
నా మహాదేశ మర్ధించి యాంధ్రులార
చల్లుడాంధ్రలోకమున నక్షితలు నేడు
అన్న గేయాల ద్వారా దేశభక్తిని చాటిచెప్పారు.

**ii. ధూర్జటి కవి రచనా విధానమును తెల్పుము.**

దూర్జటి శివభక్తుడు. పరమవైష్ణవుడైన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో శైవకవి వుండడం రాయల మత సహనానికి తార్కాణమని చెప్పాలి. లింగరాజకవి వ్రాసిన పెదకాళహస్తి మహాత్యం. మనుమడు కుమార ధూర్జటి వ్రాసిన కృష్ణరాయ విజయాన్ని బట్టి తెలుస్తున్నది. రాయల ధూర్జటి కవిత్యాన్ని "స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేల గల్గెనీ యతులిత మాధురీమహిమ అని ప్రశంసించాడట.

దూర్జటి కాళహస్తి మహాత్యం అన్న ప్రబంధాన్ని కాళహస్తీశ్వర శతకాన్ని వ్రాసాడు. దూర్జటి కాళహస్తి మహాత్యం ప్రబంధాన్ని కాళహస్తీశ్వరునికంకితంగా ఇచ్చాడు. స్కాందపురాణంలోని ఇతివృత్తాన్ని తీసుకొని వర్ణనలతో పెంచి దూర్జటి ఈ ప్రబంధాన్ని వ్రాసాడు. మూడు శివహాభక్తిచే తరించిన కథ. తిన్నని కథ, నత్కీరుని కథ ఈ కావ్యంలో వున్నవి. దూర్జటి మొదటి వేశ్యాలోలుడై తర్వాత శివ భక్తుడైనాడని ఐతిహ్యం. అతడు రాజాశ్రయంలో వుండి కూడా తన కృతిని ఈశ్వరునికి అర్పించిన మహాకవి.

దూర్జటి శైలి ప్రౌఢంగా మధురంగా వున్నది. ధారాళమైన పద్యశైలి అతనిది. రచన ఎక్కడా కుంటుపడకుండ నడిచింది. దూర్జటి కాళహస్తీశ్వర శతకం ధారాళమైన శైలిలో నడిచిన శతకం దేనిలో కవిభక్తి వైరాగ్యభావాలను ప్రకటించాడు. ఆత్మాశ్రయమైన కవిత్వానికి దూర్జటి శతకం మంచి ఉదాహరణ. దూర్జటి శివుని మీద గల తన భక్తిని, లోకమన్నా లైకిక సుఖాలన్నా తనకున్న విరక్తిని, అసహ్యతను ఈ శతకంలో భావతీవ్రతతో ప్రకటించాడు.

www.careerindia.com

**iii. అల్లసాని పెద్దన కవితవైభవము గురించి తెల్పండి.**

■ పరిచయం - 1మార్కు, విశిష్టత - 1మార్కు, రచనాశైలి వివరణ - 2 మార్కులు
= <u>4మార్కులు</u>

**కవి పరిచయం :** పెద్దన వివరములు తెలుపుట. - 1మార్కు

**రచయిత పరిచయం - విశిష్టత :** - 1మార్కు

1) అష్టదిగ్గజాలలో అగ్రగణ్యులు
2) గజారోహణ, గండపెండేరం తొడిగించుకొనుట వంటి సత్కారాలతో పాటు ఆంధ్ర సాహితీలోకంచే ఆంధ్ర కవితా పితామహునిగా బిరుదును ఆర్జించిన సాహితీ కేసరం.
3) రాయల మనోరథానుసారం ఆంధ్ర సరస్వతీ విహారంనకు అనువైన ప్రబంధ ఉద్యానవన నిర్మాణానికి నాంది పలుకుట.

**రచనా శైలి** : - 2మార్కులు

1) "అల్లసాని వారి అల్లిక జిగిబిగి" అను నానుడికి అక్షరరూపమును ఇచ్చిన ప్రబంధ కవి.
2) ఈ పద్యములు అన్నియు వర్ణనలకు ప్రతీకలు
3) సమాస బంధం లేని పద గాంభీర్యం.
4) ఉద్వేగంలేని శీఘ్రగమనం
5) పేలవత్వంలేని స్వభావికత
6) వీటికి మచ్చుతునకగా నిలిచిన ప్రబంధం మనుచరిత్ర.

******

www.careerindia.com